కనువిందు..కూచిపూడి నృత్యం

అన్నమయ్యపురంలో నృత్యార్చన

మాదాపూర్‌లోని అన్నమయ్యపురంలో నిర్వహించే అన్నమయ్య స్వరార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం నృత్యార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాకృతీస్ గురువులు ఎస్. సుచరిత, సుప్రజ శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శనతో సందర్శకులను అలరించారు. కళ్యాణరామ, ముద్దుగారే యశోద, భావయామి, గోవర్ధనగిరి కీర్తనలకు నృత్యరూపంతో అలరించారు. కళాకారులు సాయికీర్తి, రిషిత, లిప్సిక, ఐశ్వర్య, ప్రవస్తి, అభినయలు ప్రదర్శించారు. ప్రముఖ కళాకారిణి శంకరాభరణం ఫేమ్ మంజుభార్గవి కళాకారులను అభినందించారు.





మాదాపూర్: కళాకారులు కూచిపూడి నృత్యప్రదర్శనతో అలరించారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు కార్యక్రమాలలో భాగంగా శనివారం మానస స్కూల్ ఆఫ్ డ్యాన్స్ గురువు ప్రణవి తుమ్మాటి శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శనతో అలరించారు. అంబపరాకు, వినాయకకౌతం, మూషికవాహన, మీనాక్షిపంచరత్న, ముద్దుగారే యశోద, విన్నపాలు వినవలె, మరకతమణిమయ, బిందుమాలిని, తిల్లాన, నటేశ కౌతం తదితర అంశాలను కళాకారులు లౌక్య, సహస్ర, శాన్వి, వేదాక్షరి, అర్షి, పూర్వి, ప్రదీక్ష, హిమవర్షిత, దక్ష, గగన దీక్షిత, రుషిక, శ్రీనేత, హిమజ, తేజస్వి, రితిక, చైత్ర ప్రదర్శించారు.



ఘనంగా హనుమాన్ జయంతి



ఆంజనేయస్వామికి పండ్ల అలంకారం

రాయదుర్గం: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు. గచ్చిబౌలి డివిజన్‌లోని రాయదుర్గం, మధురానగర్, నానక్‌రాంగూడ, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి, గోపన్‌పల్లి తండా ఎన్టీఆర్‌కాలనీ, టెలికామ్‌నగర్, జీపీఆర్‌ఏ క్వార్టర్స్, గచ్చిబౌలితోపాటు ఇందిరానగర్‌లలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

హనుమాన్ హోమం..

గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రం ప్రాంగణంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పలురకాల పండ్లతో తయారు చేసిన దండలతో అలంకారం చేశారు. వడల దండ వేశారు. అంతకుముందు స్వామివారికి పంచామృతాలతో, వివిధ పండ్లతో తయారు చేసిన రసంతో ప్రత్యేక అభిషేకం చేశారు. అనంతరం హనుమాన్ హోమాన్ని నిర్వహించారు. ఆలయంలోని గణపతి, కాశీ విశ్వేశ్వరస్వామి, అన్నపూర్ణాదేవి, షిర్డీసాయిబాబా, ఇతర దేవతా



స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టుకుమార్

మూర్తులకు పూజలు, అర్చనలు, అభిషేకాలు, అలంకారం చేశారు. హనుమాన్‌చాలీసా పఠించారు. సాయంత్రం స్వామివారి పల్లకిసేవ నిర్వహించారు. ఆతర్వాత మహా మంగళ హారతి, ఊంజలసేవ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పటాన్‌చెరులో..

పటాన్‌చెరు టౌన్: హనుమాన్ జయంతిని



శివసాయిక్షేత్రంలో హోమం



బాల ఆంజనేయస్వామి ఆలయంలో..

పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని శాంతినగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం, జేపీ కాలనీ శ్రీ పంచముఖి హనుమాన్ ఆలయాల్లో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో ఎంఎల్‌ఏ గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, పంచముఖ ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు విరుపాక్ష ,మల్లం పవన్ పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీలో..

ఆల్విన్‌కాలనీ: బాగ్ అమీర్‌లోని శ్రీ బాలాంజనేయస్వామి ఆలయంలో కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకుల బృందం ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకుడు తెల్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలి

ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు

రాయదుర్గం: మనకున్న ఆత్మవిశ్వాసమే విజయాల్ని సాధించేలా చేస్తుందని హెచ్‌సీయూ తెలుగుశాఖ మాజీ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ నుంచి నెల్లూరు డికె ప్రభుత్వ మహిళా కళాశాల ఆధ్వర్యంలో ఎంఏ తెలుగు ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యే వారి కోసం ఉచితంగా 9 రోజులపాటు ఆన్‌లైన్ శిక్షణను ప్రారంభించారు. పోటీ పరీక్షలకు నిరంతర అధ్యయనం, సూక్ష్మ పరిశీలన, ఆత్మవిశ్వాసం ఉంటే విజేతలవుతారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. గిరి, తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ కె కరుణశ్రీ, డాక్టర్ ఎస్‌ఎల్‌వి ఉమామహేశ్వరరావు, డాక్టర్ జి పద్మప్రియ, డా.ఈశ్వరమ్మ, దివిజాదేవి, కెవి సత్యనారాయణ, వై.దివ్యశ్రీ, ఆర్ వెంకట్‌రావు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. తెలుగు వ్యాకరణం, అలంకార శాస్త్రాలు, ఛందస్సు, భాషా శాస్త్రం, ప్రాచీన, ఆధునిక సాహిత్యాలపై తమ ఉపన్యాసంలో వివరించారు.

వేంకటేశ్వర స్వామికి స్వర్ణ కిరీటం బహూకరణ



బంగారు కిరీటంను తెస్తున్న ఎమ్మెల్యే గాంధీ కుటుంబ సభ్యులు

హఫీజ్‌పేట్: చందానగర్ డివిజన్ వేంకటేశ్వర స్వామికి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, సతీమణి శ్యామలదేవి, కుమారుడు పృథ్వీ గాంధీలతో శనివారం స్వర్ణ కిరీటంను బహుకరించారు. కార్పొరేటర్లు మంజుల రఘునాథ్‌రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్‌ల పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కుటుంబాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సాయి సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్‌గౌడ్, డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులు ప్రవీణ్, సందీప్‌రెడ్డి, నరేందర్ బల్ల, యశ్వంత్, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

ఆచార్య దార్లకు సన్మానం



హెచ్‌సీయూలో ఆచార్య దార్లను సత్కరించిన డీఎస్‌యూ విద్యార్థులు

రాయదుర్గం: హెచ్‌సీయూ తెలుగు విభాగం మాజీ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావును క్యాంపస్‌లో దళిత విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. శాలువాతో సన్మానించి పూలమొక్కను అందించారు. అనంతరం డీఎస్‌యూ హెచ్‌సీయూ అధ్యక్షుడు సిలపాక వెంకటాద్రి మాట్లాడుతూ నిత్యం విద్యార్థులకు అందుబాటులో ఉంటూ పరిశోధకులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించారన్నారు. డీఎస్‌యూ కన్వీనర్ వేణు మాట్లాడుతూ ఆచార్య దార్ల పరిశోధక విద్యార్థులకు ఆదర్శనీయులన్నారు. కార్యక్రమంలో డీఎస్‌యూ నాయకులు ఈర్ల కమలాకర్, రమేష్, పురుషోత్తమ్, రానా, భాస్కర్, బిరున్, కుమార్‌రాజా, కిరణ్, నాగరాజు, మౌనిక, తులసీరామ్ పాల్గొన్నారు.

బిల్డర్ మోసం చేశాడు.. న్యాయం చేయాలంటూ ..

కేఎస్‌ఆర్ టుగెదర్‌మెంట్స్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యుల ఆందోళన

హఫీజ్‌పేట్: హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కేఎస్‌ఆర్ టు గెదర్‌మెంట్స్ అపార్ట్‌మెంట్ బిల్డర్ తమను మోసం చేశాడని శనివారం అపార్ట్‌మెంట్ ముందు ఫ్లాట్స్ ఓనర్స్ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేఎస్‌ఆర్ టుగెదర్‌మెంట్స్ అపార్ట్‌మెంట్స్ బిల్డర్ హరినాథ్‌రావు ఫ్లాట్ యజమానులను మోసం చేశాడన్నారు. అపార్ట్‌మెంట్‌కు చెందిన మెయింటెనెన్స్ డబ్బులు సుమారు రూ.3 కోట్లు బిల్డర్ వద్దనే ఉన్నాయని, భవనానికి కొంత మేర ఖర్చు చేయగా మరో రూ.2 కోట్లు అతని వద్దే ఉన్నాయన్నారు. వాటి గురించి నిలదీయగా కాలయాపన చేస్తున్నారన్నారు. రెరా, జీహెచ్‌ఎంసీ, ఎయిర్‌పోర్టు అథారిటీ, ఫైర్ సేఫ్టీ నిబంధనలకు విరుద్ధంగా రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ షాపులను నిర్మించి విక్రయించాడన్నారు. గతంలో జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేయగా దుకాణాలను కొంత మేర కూల్చివేశారన్నారు. అనంతరం బిల్డర్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ ఓనర్స్‌పై మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి తమను ఇబ్బందులకు గురిచేశాడన్నారు. జీహెచ్‌ఎంసీ, పోలీస్ అధికారులు కెఎస్‌ఆర్ టుగెదర్‌మెంట్స్ బిల్డర్‌పై చర్యలతో పాటు తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నామన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి రాజాతో పాటు సభ్యులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు

ఇంటి డిజైన్స్..

సృజనాత్మక షో..'ఇంటీరియువర్'..

సాక్షి, సిటీబ్యూరో: రేపటి నివాసాలకు చేరుకోనున్న అందాలు అబ్బురపరచాయి. ఇంటిని తీర్చిదిద్దడంలో సరికొత్త భావాల యువ సృజనకు అద్దం పట్టాయి. నగరానికి చెందిన హామ్‌స్టెక్ డిజైన్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని ఎన్‌కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన ఇంటీరియర్ డిజైనింగ్ ప్రదర్శన 'ఇంటీరియువర్' ఆహుతులను ఆకట్టుకుంది. వందలాదిగా యువ డిజైనర్లు సృష్టించిన వైవిధ్యభరిత ఇంటీరియర్ ట్రెండ్స్ వావ్ అనిపించాయి. ఈ సందర్భంగా హామ్‌స్టెక్ నిర్వాహకులు అజితారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనల ద్వారా పరిశ్రమ ప్రముఖులతో విద్యార్థులకు



నేరుగా సంబంధాలు ఏర్పడతాయని, దేశవ్యాప్తంగా పేరొందిన టాప్ ఇంటీరియర్ డిజైనర్లు షబ్నమ్ గుప్తా తదితరుల సారథ్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

హైటెక్స్‌లో ముగిసిన ఫార్మాలిటికా- 2024

మాదాపూర్: మాదాపూర్‌లోని హైటెక్స్‌లో నిర్వహిస్తున్న ఫార్మాలిటికా– 2024 ప్రదర్శన శనివారంతో ముగిసింది. చివరిరోజు కావడంతో సందర్శకులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఫార్మామెషినరీ, ప్యాకేజింగ్, ల్యాబ్ అనలిటికల్, క్లీన్‌రూమ్ సొల్యూషన్స్ తదితర అంశాలపై చర్చాకార్యక్రమాలను నిర్వహించారు. ప్రీమియర్ ఎక్స్‌పోలో 1000 కంటే ఎక్కువ బ్రాండ్‌లను 200 ఎగ్జిబిటర్లు ప్రదర్శించారు.

డ్రైనేజీ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి

కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్

పటాన్‌చెరు టౌన్: డివిజన్ పరిధిలో డ్రైనేజీ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని జీహెచ్‌ఎంసీ సిబ్బందికి కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ సూచించారు. శనివారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీ, శాంతినగర్, గొల్లబస్తీ, ఎంజీ రోడ్, పాత మార్కెట్ రోడ్డు, కటికబస్తి కాలనీలలో కార్పొరేటర్ పర్యటించి, సీసీ రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. మ్యాన్‌హోల్స్‌పై మూతలను పెట్టాలని సిబ్బందికి తెలిపారు.

వరల్డ్ బై సైకిల్ డే



లిటిల్ మిలీనియం స్కూల్ చిన్నారుల సైకిల్ రైడ్

గచ్చిబౌలి: వరల్డ్ బైసైకిల్ డేను పురస్కరించుకొని చిన్నారులు సైకిల్ తొక్కుతూ అందరినీ ఆకట్టుకున్నారు. కొండాపూర్‌లోని లిటిల్ మిలీనియమ్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రత్యేక సైకిల్ రైడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో చదివే చిన్నారులను స్కూలుకు రప్పించి సైకిల్ రైడ్‌ను ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు ఈ రైడ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ స్వచ్ఛమైన నీరే..



నీటి శాంపిల్‌ను పరీక్షిస్తున్న జలమండలి అధికారి జనార్దన్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతినగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఐజీ కాలనీలో మిషన్ భగీరథ నీటిలో పాచి రావడంతో గత నెల 31వ తేదీన సాక్షి దినపత్రికలో ' ఈ నీరు తాగేదెట్ల..?' అనే శీర్షికతో వచ్చిన కథనానికి జలమండలి అధికారులు స్పందించారు. శనివారం జలమండలి అధికారి జనార్దన్ హెచ్ఐజీ కాలనీలోని భెల్ రిటైర్డ్ అధికారి ధర్మప్రకాష్ ఇంటి వద్దకు వచ్చి మిషన్ భగీరథ నీటి శాంపిల్‌ను సేకరించి పరీక్షించారు. అనంతరం జనార్ధన్ మాట్లాడుతూ మిషన్ భగీరథ నల్లాకు ప్లాస్టిక్ పైపు పెట్టి నీళ్లు పట్టడం వలన పాకురు పట్టి వచ్చిందని వివరించారు. ప్లాస్టిక్ పైపు ఎండలో ఉంచడం వలన పైపులో పాచి వస్తుందని తెలిపారు. మిషన్ భగీరథ నీరు స్వచ్ఛంగా ఉన్నాయని నల్లా నుంచి నేరుగా నీళ్లు పట్టుకోవడం వలన ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ప్లాస్టిక్ పైపులు పెట్టుకుని నీళ్లు పట్టుకుంటే ఆ పైపులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు.

మియాపూర్ జేపీఎన్‌నగర్ కాలనీలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు



మురుగు సమస్య

మియాపూర్: మియాపూర్‌లోని జేపీఎన్ నగర్ కాలనీలో మ్యాన్‌హోళ్లు పొంగి రోడ్డుపై మురుగునీరు పారుతుంది. రోజుల తరబడి ప్రవహిస్తున్నా పట్టించుకునే వారు లేరని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు చేసిన ప్రతిసారి సంబంధిత సిబ్బంది వచ్చి బాగు చేసి వెళ్తున్నారని, మరలా రెండు రోజులకే సమస్య వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు ,అధికారులు స్థానిక సమస్యలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధీ తెలిపారు. 2వ తేదీన ఉదయం 8 గంటలకు మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ నిర్వహిస్తామన్నారు.9 గంటలకు తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరణ అనంతరం కేసీఆర్ సభ జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హెచ్‌సీయూ తెలుగుశాఖ నూతన అధ్యక్షులుగా ఆచార్య పిల్లలమర్రి రాములు

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ నూతన అధ్యక్షులుగా ఆచార్య పిల్లలమర్రి రాములు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు శాఖ అధ్యక్షులుగా ఉన్న ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు నుండి ఈ బాధ్యతలను స్వీకరించారు. ఈ పదవిలో ఆచార్య రాములు మూడేళ్లపాటు కొనసాగుతారు. తమకు బాధ్యతలు అప్పగించిన విశ్వవిద్యాలయ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుశాఖ అధ్యాపక వర్గమంతా నూతన శాఖ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీన్, స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ ఆచార్య జంధ్యాల ప్రభాకరరావు, పూర్వ శాఖాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్యులు ఎం.గోనానాయక్, డి.విజయలక్ష్మి, వంగరి త్రివేణి, భూక్యా తిరుపతి, బాణాల భుజంగరెడ్డి, పి.విజయ్ కుమార్, బాశెట్టి లత, విద్యార్థులు పాల్గొన్నారు.



'ఇస్తారా' బదులుగా 'ఇస్తా'..!

- నకిలీ క్యూఆర్ కోడ్‌తో కంపెనీ సొమ్ము బదిలీ
- రూ.4.15 కోట్లు కాజేసిన ఉద్యోగులు
- ఈ సొమ్ముతో ప్లాట్ కొనుగోలు, అప్పుల చెల్లింపులు
- ఇద్దర్ని అరెస్టు చేసిన సైబరాబాద్ పోలీసులు

సాక్షి, సిటీబ్యూరో: కంపెనీ పేరు 'ఇస్తారా' బదులుగా 'ఇస్తా' అని నకిలీ కంపెనీని ఏర్పాటు చేసి, దాని పేరుతో నకిలీ క్యూఆర్ కోడ్‌ను సృష్టించి ఏకంగా కంపెనీ సొమ్మును వ్యక్తిగత ఖాతాలకు మళ్లించారు ఇద్దరు ఉద్యోగులు. రూ.4.15 కోట్లు కొట్టేసిన ఇద్దరు నిందితులను సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్స్ వింగ్ (ఈఓడబ్ల్యూ) పోలీసులు శనివారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ ప్రధాన కేంద్రంగా ఇస్తారా పార్క్స్ ప్రై.లి. దేశంలోని 16 నగరాల్లో ఫుడ్ కోర్టులను నిర్వహిస్తుంది. ఈ కంపెనీలో చెంగిచెర్లకు చెందిన యాసిరెడ్డి అనిల్ కుమార్, సికింద్రాబాద్‌కు చెందిన మండలం రాజ్‌కుమార్ ఫ్లోర్ మేనేజర్లుగా పనిచేసేవారు. దుర్బుద్ధితో కస్టమర్లు చెల్లించే సొమ్మును సంస్థ ఖాతాలో కాకుండా వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ అయ్యేలా నకిలీ క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశారు. ఇలా నిందితులు గతేడాది మార్చి నుంచి రూ.4.15 కోట్లు మళ్లించారు. ఈమేరకు సంస్థ ప్రతినిధి మహ్మద్ ఇర్షాద్ సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాంకేతిక ఆధారాలను సేకరించిన పోలీసులు.. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఈ కొట్టేసిన సొమ్ములో రూ.40 లక్షలు పెట్టి ప్లాట్ కొనుగోలు, రూ.10 లక్షలతో అప్పులు తీర్చుకోవడంతో పాటు ఈ మోసంలో సహకరించిన సహోద్యోగులకు రూ.70 లక్షలు, చిట్టీ నిర్వాహకులకు రూ.60 లక్షలు చెల్లించామని, మిగిలిన సొమ్మును వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేశారు.

చెట్ల కొమ్మలు తొలగించరా..



ప్రశాంత్‌నగర్ కాలనీలో..

- 25రోజులు గడిచినా పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు



దీప్తిశ్రీనగర్, శాంతినగర్ కాలనీలో రోడ్ల పక్కన చెట్ల కొమ్మలు

మియాపూర్: చందానగర్ సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్యం కొరవడింది. గాలి, వానకు పడిపోయిన చెట్లకొమ్మలు, విద్యుత్ సంబంధిత మరమ్మతుల సందర్భంగా చెట్ల కొమ్మలు తొలగించిన వాటిని రోజుల తరబడి రోడ్లపైనే వదిలేస్తున్నారు. సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోపోవడంతో కాలనీ, బస్తీ, రోడ్లపై దర్శనమిస్తున్నాయి. దీంతో స్థానికులు రాకపోలకు ఇబ్బందులు పడుతున్నారు. మియాపూర్‌లోని దీప్తిశ్రీనగర్, క్రాంతినగర్, ప్రశాంత్‌నగర్, ఎఫ్‌సిఐ కాలనీ, ప్రగతి ఎన్‌క్లేవ్, మయూరినగర్ తదితర కాలనీలలో గాలివానకు విరిగిపడిన చెట్ల కొమ్మలను రోడ్లపక్కనే వదిలేశారు. మే 7వ తేదీ అకాల వర్షం, గాలివాన బీభత్సం సృష్టించింది. చెట్లు విరిగిపడి, కరెంట్ స్తంభాలు కూలి గంటల తరబడి విద్యుత్ నిలిచిపోయింది. అధికారులు కొమ్మలను తొలగించి కాలనీ, బస్తీలలో రోడ్ల పక్కనే వేశారు. నేటికీ అవి రోడ్ల పక్కన కనిపిస్తున్నాయి.











సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462